కత్తుల తండాలో తెగిన విద్యుత్ తీగ

- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ అధికారులు
- ట్రాక్టర్ సాయంతో వైర్లు సరిచేసిన గ్రామస్తుడు

నర్సింహులపేట, డిసెంబర్ 14: విద్యుత్ సమస్యలపై అధికారుల పట్టింపులేనితనంతో రైతులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని నర్సింహపురం బంజర పంచాయితీ పరిధిలోని కత్తులతండాలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఇండ్లకు సరఫరా అయ్యే విద్యుత్ తీగ ఈ నెల 13న మధ్యాహ్నం తెగిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవంతో ప్రమాదం తప్పింది. అయితే, తెగిన కరెంటు వైర్‌ను సరి చేయాలని శుక్రవారం సుమారు పదిసార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు. శనివారం సాయత్రం వరకూ ఎవరూ రాకపోవడంతో తండాకు చెందిన గులాబీసింగ్ అనే వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ నిలిపివేసి అతడి ట్రాక్టర్ సాయంతో పైన నిలబడి ప్రమాదం అని తెలిసినా తెగిన వైర్‌ను అతికించిచాడు. విద్యుత్ అధికారులకు వ్యవసాయ మోటర్ల బిల్లుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ మరమ్మతులు చేయడంలో లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

తండా వద్ద తెగిన కరెంటు వైర్

ట్రాక్టర్‌పై నిలబడి వైర్‌ను సరిచేస్తున్న గులాబీసింగ్

తొర్రూరులో చెట్ల తొలగింపు పనులు పరిశీలిస్తున్న అధికారులు

పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

తొర్రూరు/పెద్దవంగర, డిసెంబర్ 14 : సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దని ఆర్డీవో గణేశ్, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శనివారం తొర్రూరు, పెద్దవంగర మండలాల్లోని పలు సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, తొర్రూరులో చెట్ల తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా 16వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, వార్డు ఆఫీసర్లకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మెయిన్ రోడ్ డివైడర్ పైన ఉన్న క్రోనోకార్పస్ చెట్ల తొలగింపు పనులను పర్యవేక్షించారు. రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి, ప్రశాంత్ పాల్గొన్నారు.

'డ్వాక్రా అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి'

బయ్యారం డిసెంబర్ 14 : డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బాలాజీపేటకు చెందిన మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం రామాలయం సెంటర్ వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. మహిళా సంఘాలకు సంబంధించిన లావాదేవీల విషయంలో వీవోఏ అవినీతికి పాల్పడిందని, ఈ విషయంపై వారం క్రితం మహబూబాబాద్ డీఆర్డీఏ పీడీ, ఏపీఎంలకు ఫిర్యాదు చేసినా ఇంతవరకూ పట్టించుకోలేదని ఆరోపించారు. అంతే కాకుండా శ్రీనిధి లోన్లు ఇచ్చిన సమయంలో ఇన్సూరెన్స్ పేరుతో ఒక్కొక్క సభ్యురాలి వద్ద రూ.5 వేల వరకు తీసుకున్నారని, లోన్లు ఇచ్చిన సమయంలో రూ.వెయ్యి, నెలవారీ చెల్లింపుల సమయంలో రూ.వంద అదనంగా తీసుకుంటుండడంతో రూ.లక్షల్లో నష్టపోయామని వాపోయారు. దీనిపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు ఝాన్సీ, కవిత, స్వరూప, సత్తమ్మ, రమాదేవి, పార్వతి, శిరీష పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

CHANGE OF NAME

★I, FASAHATH MIRZA F/o MIRZA RUMAYSA FATHIMA, R/o: 1-8-376, BALASAMUDRAM COLONY, HANUMAKONDA DESTRICT, 506001, WE HAVE CHANGED OUR DAUGHTER NAME as RUMAYSA FATHIMA
NTW-7706

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ప్రభుత్వ హాస్టళ్లలో కామన్ డైట్ మెనూ ప్రారంభం

మరిపెడ : సాంఘిక సంక్షేమ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి పొంగులేటి

మహబూబాబాద్ రూరల్ : హాస్టల్‌లో డైట్ మెనూ చార్ట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 14: పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య, వసతి కల్పించడానికి ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో శనివారం కామన్ డైట్ మెనూను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్, ఎస్పీ భోజనం చేశారు. సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. అలాగే, మరిపెడ పీహెచ్‌సీలో దంతాలపల్లి, సీరోలు, నర్సింహులపేట మండలాలకు చెందిన 108 వాహనాలను ప్రారంభించారు. టీజీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ పాఠశాల, జ్యోతిబాపూలే పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కే వీరబ్రహ్మచారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే, మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి గ్రామం ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలో మెనూ చార్ట్‌ను ఎస్పీతో కలిసి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రారంభించారు. ప్రోగ్రాం నోడల్ అధికారి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. గార్లలోని ఆశ్రమ పాఠశాలలో డీపీవో హరి ప్రసాద్ ప్రారంభించగా ఎంపీడీవో మంగమ్మ, ఎంఈవో వీరభద్రరావు, డీటీ సుధాకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాలోత్ శివ నాయక్, హెచ్ఎం జోగయ్య పాల్గొన్నారు. డోర్నకల్‌లోని ఎస్సీ బీసీ కాలనీ ఎస్టీ హాస్టల్ డైట్ మెనూను తహసీల్దార్ కృష్ణవేణి ప్రారంభించారు. వార్డెన్ వీరస్వామి పాల్గొన్నారు. దంతాపల్లిలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో మండల ప్రత్యేకధికారి వీరన్న, ఆశ్రమ గురుకుల పాఠశాలలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, పెద్దముప్పారం ఎస్సీ హాస్టల్‌లో ఎంపీడీవో వివేక్‌రాం ప్రారంభించారు. చిన్నగూడూరులోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో తాహసీల్దార్ మహబూబ్‌అలీ, ప్రత్యేకాధికారి భీమ్లానాయక్ ప్రారంభించారు. ప్రోగ్రాం ఇన్‌చార్జి నాగరాజు, వార్డెన్ సురేశ్, ఆర్ఐ వెంకన్న పాల్గొన్నారు. ఇనుగుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో జిల్లా సివిల్ సప్లయ్ ఆఫీసర్, మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ జయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ ఆకుల రవి పాల్గొన్నారు. కేసముద్రంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి డైట్ మెనూను ప్రారంభించారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి మధుసుదన్‌రాజు, తహసీల్దార్ ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి పాల్గొన్నారు. గంగారంలోని ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ఎంపీడీవో అప్పారావు ప్రారంభించారు. హెచ్ఎం కల్తి కాంతారావు, పీడీ కొమ్మాలు, ఉపాధ్యాయులు సుధాకర్, రమేశ్, ప్రేమ్‌సాగర్, రాంచందర్, చింతగూడెం మాజీ సర్పంచ్ ఇర్ప సూరయ్య పాల్గొన్నారు. కురవిలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పరిశీలకుడు ఎం ఎర్రయ్య ప్రారంభించారు. డీబీసీడీవో నర్సింహారావు, ఎంపీడీవో వీరబాబు, హెచ్ఎం బాబు, హెచ్‌బ్ల్యూవో సునీత, వెంకన్న, అమర్సింగ్, జనార్దన్, అనిల్, రవి, మంగీలాల్, ధర్మ, గోవర్ధన్, శ్రీను, బాలరాజు, శారద పాల్గొన్నారు. కొత్తగూడలోని గిరిజన బాలికల, బాలుర వసతి గృహంలో ఉపాధ్యాయులతో కలిసి ఏటీడీవో భాస్కర్ మోనును ప్రారంభించారు. ఉపాధ్యాయులు లక్ష్మయ్య, ఆదిలక్ష్మి, వార్డెన్ భాగ్యమ్మ పాల్గొన్నారు

చెరువులో పడి వృద్ధురాలి మృతి

తొర్రూరు, డిసెంబర్ 14 : చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన తొర్రూరులో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. తొర్రూరుకు చెందిన రామగిరి పద్మ తల్లి సంగ నర్సమ్మ(95) శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు బయటికి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియలేదు. తొర్రూరు పెద్ద చెరువులో నీటిపై తేలుతున్న వృద్ధురాలి మృత దేహాన్ని గమనించిన కొందరు పద్మకు సమాచారం అందించారు. పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బోల్తా పడిన వాహనం

బొలెరో వాహనం బోల్తా

ముగ్గురికి గాయాలు

మరిపెడ, డిసెంబర్ 14 : బొలేరో వాహనం బోల్తా పడి ముగ్గురికి గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన శనివారం మండలంలోని కుడ్యా తండా సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఉదయం బొలెరో వాహనం కరీంనగర్ నుంచి ఖమ్మం వైపు వెళ్తుండగా కుడ్యా తండా సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించబోయి రోడ్డుపై గుంతల్లో పడి బోల్తా కొట్టింది. అందులో ఐదుగురు ప్రయాణిస్తుండగా వారిలో సంపత్, అనిల్‌కు స్వల్పగాయాలు, కోటికి తీవ్రగాయాలయ్యాయి. వారిని దవాఖానకు తరలించారు.

సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై రమేశ్‌బాబు

ఫిర్యాదు చేసిన గంటలోపే ఫోన్ అప్పగింత

నెల్లికుదురు, డిసెంబర్ 14 : రూ.లక్ష విలువ చేసే సెల్‌ఫోన్ పోయిందని బాధితుడు నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేశ్ బాబుకు శనివారం ఫిర్యాదు చేయగా గంటలో దర్యాప్తు చేసి, కేసును ఛేధించి సెల్‌ఫోన్‌ను ఫిర్యాదు దారుడికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. అశోక్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం ఓ వివాహ వేడుకలో రూ.లక్ష విలువ చేసే సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో ఫోన్ దొరికిన వ్యక్తి ఆ సెల్‌లో వేరే సిమ్‌కార్డు వేసుకుని వినియోగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బాధితుడు సెల్‌ఫోన్ లొకేషన్‌తో దాన్ని వినియోగిస్తున్న వ్యక్తి నెల్లికుదురుకు చెందిన వాడుగా నిర్ధారించుకుని స్థానిక పోలీసు స్టేషనల్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు గంట వ్యవధిలో సెల్‌ను ఎస్సై స్వాధీనం చేసుకుని, బాధితుడు అశోక్‌కు అప్పగించారు. దీంతో ఎస్సై రమేశ్ బాబును బాధితుడితో పాటు స్థానికులు అభినందించారు.

ఎస్ఎఫ్ఐ పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం డిసెంబర్ 14 : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి సంఘం నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గుగులోత్ సూర్య ప్రకాశ్, జిల్లా కమిటీ సభ్యుడు బానోత్ సింహాద్రి, మండల నాయకులు లోకేశ్, వినయ్, అఖిల్, తరుణ్, అజయ్, మురళి, మోహన్ పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

గార్ల, డిసెంబర్ 14. పుల్లూరు పంచాయతీ పరిధి దేశ్య తండాకు చెందిన భూక్యా వీరు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని దుర్గా ప్రసాద్ యువ సంఘం బాధ్యులు శనివారం పరామర్శించి, రూ.7వేల ఆర్థికసాయం అందజేశారు. బానోత్ రవి, జాటోత్ రమేశ్, బానోత్ సురేశ్, బొడ వినోద్, రాంబాబు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు ఆయన శనివారం మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరించి, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను గాలికి వదిలి వేశాడన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మహంకాళీ వీరన్న, బీఆర్ఎస్ నాయకులు కన్న, వెంకన్న, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంతో కేసులు పరిష్కరించుకోవాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సురేశ్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14 : కక్షిదారులు తమ సమయం వృథా చేయకుండా కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ సురేశ్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి, కేసుల పరిష్కారంపై కక్షిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో అనేక కేసులు పేరుకు పోయి ఉన్నాయని, సివిల్, కుటుంబ కలహాలు, బ్యాంకు చెక్స్ బౌన్స్ వంటివి రాజీమార్గం ద్వారా పరిష్కరించేలా చూడాలన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు పైకోర్టులకు వెళ్లే అనుమతి లేదన్నారు. కాగా, జాతీయ లోక్ అదాలత్ ద్వారా 1,801 కేసులు పరిష్కరించి రూ.1,10,19,658 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, పీపీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ తిరుపతిరావు, బ్యాంకు మేనేజర్లు అబ్దుల్ రహీం, రవి కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

నెల్లికుదురు, డిసెంబర్ 14 : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. 19 ఏళ్ల బాల, బాలికలకు నెట్‌బాల్ పోటీలు, 14, 19 ఏళ్ల బాల, బాలికలకు తాగ్‌తా, 17 ఏళ్ల బాల, బాలికలకు కురశ్ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. పోటీల్లో ఉమ్మడి 10 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు రాష్ట్ర జట్టు తరుపున ఈ నెల 22 నుంచి 27 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కోర్బా పట్టణంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపివుతారని తెలిపారు. ఈ క్రీడా నిర్వహణలో మొత్తం 100 మంది అధికారులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య, సోమారపు ప్రవీణ్, ఇమామ్, కొమురయ్య, శంకర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పొదుపు సంఘాల్లో చేరాలి

మరిపెడ, డిసెంబర్ 14 : ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే వయసుతో సంబంధం లేకుండా పొదుపు సంఘాల్లో చేరాలని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకుడు గద్దల జాన్ పిలుపునిచ్చారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కేందంలోని స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాన్ మాట్లాడుతూ మహిళలు, రైతులు, కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే వారందరూ పొదుపు సంఘాల్లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మండల కోఆర్డినేటర్ ఐనాల పరశురాములు, చిన్నగూడూరు మండల కోఆర్డినేటర్ బర్పటి రాధ, ఏరియా కోఆర్డినేటర్లు జిన్న లచ్చయ్య, బాషిపంగు వీరబాబు, ఆలేటి వంశీ, మరిపెడ కోఆర్డినేటర్ బాషిపంగు వెంకటరమణ, అబ్బాయిపాలెం కోఆర్డినేటర్ జినక సువార్త, కృష్ణమూర్తి, పొదుపు సంఘాల, సొసైటీ లీడర్లు గంధసిరి చొక్కం, గంట్ల నాగమణి, గంధసిరి అండమ్మ, బయ్య నిర్మల,గందసిరి మాధవి, విప్లవ, షేక్ ముజీరాబి, షేక్ మున్ని, షేక్ హఫీయ, నర్సమ్మ,ఆలువాల మంజుల, చైతన్య, సతీశ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్/కురవి, డిసెంబర్ 14 : ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో ప్రజల సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనూష, రాజేశ్వరి, పద్మ, అరుణ,, భవాని, వెంకటేశ్ పాల్గొన్నారు. డోర్నకల్ మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. నాయకులు బొబ్బ వెంకట రెడ్డి, గండు రవి, మారు కొండయ్య, శ్రీను, గురవయ్య, ఉపేందర్ పాల్గొన్నారు. కురవిలో సీపీఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్, పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. కట్ల కృష్ణయ్య, ఆమెడ నాగయ్య, గంధసిరి జ్యోతిబసు, వీరేందర్, వీరలక్ష్మి, మోహన్‌రావు, దర్గయ్య, గోపి, వెంకన్న, లాలయ్య, ఉపేందర్, వెంకటచారి పాల్గొన్నారు

కురవి : 13వ వార్డులో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

డోర్నకల్ : పెరుమాండ్ల సంకీసలో..

నేటి నుంచి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14 : జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను ఆది,సోమవారాల్లో నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల కోసం జిల్లాల్లో పటిష్టమై బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో 7,680 మంది అభ్యర్థులకు గాను 21 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ముందస్తుగా జిరాక్స్ సెంటర్లను సైతం మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురు మించి గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు ర్యాలీలు, మైకులు డీజేలు, ప్రచారాలకు అనుమతి లేదని తెలిపారు. జిల్లాలోని వివిధ రాజకీయ నాయకులు, వివిధ సంఘాల వారు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

తొర్రూరులో దుప్పట్లను అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

పేదలకు అండగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్

తొర్రూరు, డిసెంబర్ 14 : నిరుపేదలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటూ సేవలను అందిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జడ్పీ ఫ్లోర్ మాజీ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం తొర్రూరులో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నియోజక వర్గంలోని నిరుద్యోగులు, నిరుపేదలు, మహిళలకు ఎన్నో సేవలను అందించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, నాగరాజు, వెంకన్న, ఉప్పలయ్య, భూ పతి కుమారస్వామి, సోమన్న, ఎల్లయ్య, అశోక్, పాపయ్య పాల్గొన్నారు.

'దొడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వాలి'

కేసముద్రం, డిసెంబర్ 14 : సన్న రకం ధాన్యంతో పాటు దొడ్డు రకానికీ బోనస్ అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ 24 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మారుతున్నాయన్నారు. వారం రోజులు గడిచినా రైతుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణ మాఫీని అమలు చేయాలని, పంట పెట్టుబడి అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవుల కట్టయ్య, ఉప్పలయ్య, చంద్రయ్య,. వీరన్న, హతీరామ్, రాజు, హరి పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కార్యకర్తలకు అండగా ఉంటాం

పెద్దవంగర, డిసెంబర్ 14 : ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు అన్నారు. శనివారం మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల రమేశ్ ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నేతలతో కలిసి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ పులిగిల్ల రజితాపూర్ణచందర్, నాయకులు సుమన్, చంద్రయ్య, ఉప్పలయ్